

# గిగోలో

బాసూప్రసాద్


నన్నెవరైనా 'గిగోలో' అంటే నా కిష్టముండదు. అందుకే రావుగారు నన్ను గిగోలోగా వర్ణించాడని వినగానే ముఖం చిట్లించుకొన్నాను. కానీ రాధాదేవీ అదేమీ పట్టించుకోకుండా తన ధోరణిలోనే మహదానందంగా చెప్తకు పోతోంది...

"అప్పుడాయన మొహం చూడాలి. జేవురించింది అంటారే, అలా ఉంది. 'ఏమిటే. నీ గిగోలోగాణ్ణి కూడా నా ఖర్చు మీద దేశాలన్నీ తిప్పాలా?' అంటూ అరిచాడు. దానికి నేనేమీ చలించలేదు. అతి కూల్‌గా 'మీ ఖర్చు మీదకాదు, రజనికి ఎవరు ఖర్చు పెడుతున్నారో వాళ్ళ ఖర్చు మీదే' అన్నాను.

దెబ్బకి నీరసపడిపోయేరు. మళ్ళీ పుంజుకొని 'రజని అంటే నా పర్సనల్ సెక్రటరీ. కంపెనీయే భరిస్తుంది. 'నా పెళ్ళాం రంకు మొగుడిక్కూడా ఖర్చు పెట్టండి' అంటే కంపెనీ వాళ్ళు ఒప్పుకొంటారా?" అంటూ కచ్చగా వాదన మొదలెట్టేరు. నేను ఖరాఖండీగా చెప్పేసాను- "చూడండి, యూరోప్ ట్రిప్పులో మీతోబాటు రజనిని కంపెనీ ఆఫీషియల్‌గా పంపిస్తోంది. పెర్క్స్ క్రింద భార్యగా నన్నుకూడా ఏలౌ చేస్తోంది. కానీ మీ రిద్దరూ ఝామ్మని తిరుగుతూంటే నేనేం చెయ్యాలని మీ ఉద్దేశ్యం? అందుకే కిషన్ని కూడా తోడు తీసుకెళతానంటున్నాను. అతని ట్రిప్పు ఖర్చు ఎక్స్‌పోర్టరు దగ్గరే లాగుతారో, ఇంపోర్టర్ దగ్గరే గుంజుతారో, లేకపోతే అతనేదో కన్సల్టెంట్ అని చెప్పి కంపెనీ దగ్గరనే ఒడేస్తారో అది మీరు చూసుకోండి. డట్సాల్' అని చెప్పేశా. వచ్చే నెల ఈ పాటికి మనం లండన్, పారిస్ అంతా తిరిగేస్తూ ఉంటాం. వాహ్! ఆర్ యూ నాట్ హేపీ" అంది రాధాదేవి నా భుజాలమీద చేతులేస్తూ, ముఖంలో ముఖంపెట్టి.

నా ఆనందం నా మొహంలోనే కనబడుతోంది గాబోలు, సమాధానం కోసం ఆగకుండా పెదాలు కలిపి, వాటేసుకొంది. నా చేతులు అప్రయత్నంగానే ఆమె పిరుదులను చుట్టివేసి, మంచం మీదకు ఆమె శరీరాన్ని చేర్చాయి. ఆమె నా చొక్కా గుండీలు విప్పుతుండగా, ఇందాకటి నుంచీ మనస్సులో ఉన్న ముల్లు బయటకు తొంగిచూసింది.

"నన్ను గిగోలో అనడం ఏమిటి కొత్తగా? గిగోలో అంటే ఏమిటో తెలుసా?- డబ్బు కోసం తనకన్నా పెద్దదైన స్త్రీతో తిరిగేవాడు. నేనేమైనా డబ్బు కోసం నీ వెంట పడ్డానా?" అన్నాను పక్క



మీద లేచికూచుని. రాధాదేవి తన చేతులు రెండూ తలకింద పెట్టుకుని నన్ను చాలా పరీక్షగా చూసినట్టు చూసింది ఎగాదిగా. చిలిపితనం కనబడనీయకుండా నవ్వు అదిమిపెట్టి, "చూడు మిస్టర్ కిషన్, నువ్వింకా చిన్నవాడివి. పనులు సాధించుకొనే విద్య నీ కింకా తెలీదు. నీకు బాగా తెలిసిన విద్య ఒక్కటే ఉంది. ఆ విద్య ప్రదర్శించు ఇప్పుడు" అని పకపక నవ్వుతూ, లేచి నన్ను తనపైకి,. లాక్కుంది.

నా పేరు కిషన్ కాదు, ప్రశాంత్. రాధాదేవి అలా పిలుస్తుంది. ఒరిజినల్ రాధ కృష్ణుడి కంటె ఎంత పెద్దదో తెలియదు కానీ, ఈమె మాత్రం నాకంటె ఇరవై యేళ్ళు పెద్దది. ఏడాది క్రితం అడ్వర్‌టైజింగ్ ఏజన్సీస్ ఆఫీసులో ఆమె ఛాంబర్లో మొదటిసారి ఆమెను చూసినప్పుడు వయసు నలభై యేళ్ళలోపే వుంటాయనుకొన్నాను. కానీ అప్పటికే ఆమెకు నలభై నాలుగట. ఏకాంతంలో ఎంతో చిలిపిగా, సెక్సీగా కనిపించే ఆమె ఆఫీసులో హుందాగా, దర్జాగా, దర్పంగా కనబడుతుంది.

అందుకే ఆమె దగ్గరకు నేను ఫ్రీలాన్స్ ఫోటోగ్రాఫర్‌గా ఫోటోలు తీసుకెళ్ళి చూపించడానికి వెళ్ళినప్పుడు చాలా నెర్వస్‌గా ఫీలయ్యేను. ఒక్క చూపుతోనే ఫోటోగ్రఫీలో నా నైపుణ్యాన్ని ఆమె కనిపెట్టింది– 'మంచి కెమెరాతో తీస్తే ఎఫెక్ట్ ఇంకా బాగా వచ్చేద'ని వ్యాఖ్యానించింది. వివరించాను– నా మధ్య తరగతి నేపథ్యాన్నీ, నిరుద్యోగాన్నీ, సిటీలో ఒంటరి జీవితాన్నీ, ఫోటోగ్రఫీ హాబీని కూటి కోసం ఉపయోగించుకోవడాన్నీ–ఆమె శ్రద్ధగా వింది. మంచి కెమెరా కొనడానికి లోన్ ఇప్పించింది; తన కంపెనీ నుండి నాకు నెలకు మూడువేలు ఆదాయం వచ్చేటట్టు కాంట్రాక్టు కుదర్చింది; వాళ్ళాయన మేనేజింగ్ డైరెక్టర్‌గా వున్న కార్పొరేషన్ నుండి పబ్లిసిటీ వర్కు, ముప్పై వేల రూపాయల పని ఇప్పించింది ఒకసారి.

నాకు నెలకు అయిదారు వేల రూపాయలు వస్తున్నాయంటే కారణం ఆవిడ పేట్రనేజ్ మాత్రమే. ఆ కారణం చేతనే నేనామెకు పడక సుఖాలను అందిస్తున్నాననడం తప్ప, నిజానికి మా ఇద్దరి మధ్యా వారధి కళాభిరుచే. నాకు కళ సహజంగా వచ్చింది. ఫోటో ఇలా తీస్తే బాగుంటుందనిపిస్తుంది, తీసేస్తాను. కానీ ఆమె కళను అధ్యయనం చేసిన మనిషి. నేను తీసిన ఫోటో ఎందుకు బాగుందో, ఏ ప్రసిద్ధ చిత్రం పోలికలు దానిలో కనబడుతున్నాయో, లైటింగ్‌లో తేడాలుంటే ఎంత పాడయి ఉండేదో అన్నీ తర్కించి విశదీకరించేది. అందుకే ఆమె అంటే గురుభావం నాకు. ఆమె అన్ని విధాలా నా కంటె పై మెట్టులో ఉన్నప్పుడు వేరే భావం ఎలా ఉంటుంది? ఆమె బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్‌లో గోల్డ్ మెడల్ సంపాదించింది. స్వంతంగా అడ్వర్‌టైజింగ్ సంస్థ పెట్టి లక్షలు సంపాదిస్తోంది. భర్త ఉన్నతోద్యోగి. పిల్లలిద్దరూ డెహ్రాడూన్‌లో ,రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్నారు. చాలా పెద్ద క్లబ్బులలో సభ్యురాలు.

అందుకే ఆమె ఓ రోజు సాయంత్రం ఒక హోటల్‌లో డిన్నర్‌కి ఒంటరిగా రమ్మని ఆహ్వానిస్తే ఆమె చూసిన చూపుకి తబ్బిబ్బు పడ్డాను. అప్పటికి మా పరిచయం జరిగి మూడు నెలలయింది. డిన్నర్ చేస్తుండగానే రాధాదేవి ఆడవాళ్ళతో నా సంబంధాల గురించి అడిగింది. నేను నిజం చెప్పేసాను. అప్పటికే నలుగురు ఫ్రెండ్స్‌తో శారీరకంగా కలిసి వున్నాననీ, నిరుద్యోగం కారణంగా ఎవరూ నన్ను పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడలేదని. ఆమె చిరునవ్వు నవ్వింది. నవ్వుతూనే–

"ప్రశాంత్! ఒకసారి మనం సెక్స్ అనుభవిద్దామా" అంది. నాకు అది జోక్‌గా తీసుకోవాలో, సీరియస్‌గా తీసుకోవాలో తెలియలేదు. జవాబివ్వకుండా ఆమె ముఖంలోకి చూస్తూ ఉండిపోయాను. ఆమె నవ్వు ఇగిరిపోయింది. కళ్ళలో నీళ్ళు తిరుగుతుంటే–

"దీనికి ఈ వయసులో కూడా సెక్స్ కావల్సి వచ్చిందా అనుకొంటున్నావా? లీవిట్" అంది కంఠంలో దృఢత్వం తెచ్చుకుంటూ. నేను చటుక్కున ఆమె చెయ్యి పట్టుకొన్నాను. "మేడమ్, ప్లీజ్ అలా మాట్లాడకండి. మీరు నాకు ఎంతో ఉపకారం చేసారు. నేను..."

ఆమె అహం దెబ్బతింది. "ఆ ఉపకారాలకీ, దీనికీ సంబంధం లేదు. నేను నీకు శారీరకంగా కావాలనుకొంటేనే, నువ్వు కూడా ఎంజాయ్ చేస్తానంటేనే మనం కలుద్దాం. నాకు 'చారిటీ' అక్కర్లేదు" అంది రోషంగా.

పరిస్థితి చక్కదిద్దడం నా వంతయింది. "మేడమ్, అర్థం చేసుకోండి. నేను మిమ్మల్ని ఆ దృష్టితో ఎప్పుడూ చూడలేదు. మీరు ఒకసారి వచ్చే ఆదివారం మా రూముకి రండి. అక్కడ ఇంటిమేట్‌గా మాట్లాడుకొందాం. తక్కిన విషయాలు వాటంతట అవే జరుగుతాయి" అన్నాను.


తక్కిన విషయాలు వాటంతట అవే జరిగాయి. ఆమె సాదా కాటన్ చీర కట్టుకొని మా రూముకి వచ్చినప్పుడే, నా మనస్సు ఝల్లుమంది. మా మడత మంచం మీద విశ్రాంతిగా ఆమె వాలినప్పుడు ఆమె అవయవాల పరిపూర్ణత్వం ఇన్నాళ్ళు నా ఫోటోగ్రాఫర్ కళ్ళకు ఎందుకు కనబడలేదా అని ఆశ్చర్యపడ్డాను. మనం మానసికంగా ఏర్పరచుకొన్న అవరోధాలే వాటికి కారణం అనుకుంటాను. రాధాదేవిని ఇంతకాలం ఒక ఇంటలెక్చువల్‌గానే చూసాను. కానీ ఇప్పుడు చూసే జాణతనం ఎక్కడ దాగిఉందో! కావలసిన అనుభూతిని నిస్సిగ్గుగా కోరి సాధించగల ఆమె అధికారం, మగవాడి బలహీన క్షణాలని ఎరిగి ఓపికతో పునరుద్రేక పరచగలిగిన ఆమె ప్రౌఢతనం–

అలసటెరుగని నా ఆరోగ్యం, యవ్వనం, నా పూర్వ అనుభవం – అన్నీ కలిసి మా రతిక్రీడా సమయాన్ని ఎంతగానో పెంచాయి.

సేదతీరే సమయంలో నన్ను తనవైపుకి తిప్పుకుని "ముసలి భర్తవద్ద సుఖం పొందలేని పడుచు పెళ్ళాం పక్కలో పరోపకార బుద్ధితో దూరిన పక్కింటి కుర్రాడిలా ఫీలవుతున్నావా?" అంది. నేను బిత్తరపోతే, ఫకాలున నవ్వి "గుర్తుంచుకో, నీది పరోపకారి బుద్ధీ కాదు, నేను పడుచుదాన్నీ కాదూ, మా ఆయన నపుంసకుడూ కాదు" అంది మళ్ళీ.

నపుంసకుడు కాకపోయినా, నారీ హృదయం తెలియని వాడేమోననుకున్నాను. మన సమాజంలో– సాహిత్యంలో కూడా–'ఫిమేల్ సెక్సువాలిటీ'ని సాధారణంగా గుర్తించరు. సెక్స్‌పై అనురక్తి చూపించిన స్త్రీ అంటే దిగజారిపోయినట్టే లెక్క మనవాళ్ళకి.

నాలుగైదు కలయికల తర్వాత రాధాదేవి స్వయంగా వాళ్ల వైవాహిక జీవితం గురించి వివరించింది. రావుగారు ఛాందసుడు కాదు;



గ్రంథపాగుడేవట. పర్సనల్ సెక్రటరీతో సంబంధం వుందిట. అసలు గత పదిహేనేళ్లుగా రాధాదేవి, రావుగార్ల మధ్య సెక్స్ క్రమంగా అంతరించిపోయిందట. ఇద్దరూ తమతమ రంగాలలో వృద్ధి చెందడంలోనే ఆనందాన్ని అనుభవించేవారట. ఎప్పుడైనా తప్పనిసరిగా ఏ మేరేజి యానివర్సరీనాడైనా పట్టుబట్టి చేరువైనా ఉద్రేకం రగిలేది కాదుట. సెక్స్ లైఫ్ లేకపోయినా అన్యోన్యంగా వుండవచ్చని ఇద్దరికీ అనిపించాక ఇక దాని గురించి మరిచేపోయారట.

మధ్యమధ్యలో రావుగారు సేల్స్‌గర్ల్స్ దగ్గర సుఖం పొందుతున్నాడని తెలిసినా రాధాదేవి 'పోన్లే, దాన్దేముంది' అనుకునేదిట. కానీ నాలుగేళ్ల క్రితం రావుగారు పద్దెనిమిదేళ్ల అప్సరసలాటి రజనిని పర్సనల్ సెక్రటరీగా వేసుకుని వారానికి రెండు, మూడుసార్లు ఇంటికే తీసుకొచ్చి అనుభవించడం మొదలుపెట్టేసరికి అసూయపడిందట, 'ఆయన అవసరం మాత్రం తీరుతోంది' అని. 'సరే తనను కదిలించగలిగేవారెవరైనా వుంటే అప్పుడే చూసుకోవచ్చు' అని ఊరుకుందిట. నాతో పరిచయం కలిగిన రెండు వారాల్లోనే నిర్ణయించుకుందిట – నేనే తనకు కావలసిన వాడినని.


రాధాదేవి మా సంబంధం గురించి రావుగారికి చెప్పినప్పుడు ముఖం చిట్లించుకున్నాట్ట కానీ ఏమనలేదుట. ఆయన ఎదురుగానే రాధాదేవి నాతో చనువుగానే వుండేది. ఆయన నాతో మామూలుగా, గౌరవంగానే మాట్లాడేవాడు. కంపెనీద్వారా యూరోపు ట్రిప్పు ఛాన్స్ రావుగారికి రావడంతో వచ్చింది చిక్కంతా. భార్యనూ, సెక్రటరీని ఇద్దరినీ వెంటబెట్టుకు వెళ్లడానికి కంపెనీ 'ఎలౌ' చేయడంతో రాధాదేవి పట్టుబట్టింది – నన్నూ వెంటబెట్టుకు వస్తానని.

"ఏమిటి, అలా ఆలోచనలో పడిపోయావు? మన తొలిపరిచయం గురించి ఫ్లాష్‌బ్యాక్‌లోకా? మనిద్దరం కలిసి ప్యారిస్ మ్యూజియంలో కళాఖండాలు చూస్తే ఫ్లాష్ ఫ్రంట్‌లోకా?" అంది రాధాదేవి, నా ఛాతీ మీద ఉంగరాలు వేలితో చుడుతూ.

"అబ్బే ఏమీలేదు. నాకు ఒకటనిపిస్తోంది. నువ్వు రావుగారితో ముందే చెప్పేస్తే మంచిది. మనం విమానం ఎక్కిన దగ్గర్నుంచీ, రజని ఆయనతోనూ, నువ్వు నాతోనూ వుంటేనే మంచిది. నువ్వు పగలంతా ఆయనతో తిరిగి, రాత్రి మాత్రం నా దగ్గరకొస్తే అదోలా వుంటుంది."

"పిచ్చి కిషన్, నేనది ఆలోచించలేదనుకున్నావా? అది ఎప్పుడో చెప్పేశా. ఆయనకి కావల్సిందీ అదే."

తన పెళ్లాం ఎదుటివాడితో తన కళ్లెదుటే తిరుగుతూంటే రావుగారు ఎలా ఊరుకోగలిగాడో నా మధ్యతరగతి మనస్తత్వానికి అంతుబట్టలేదు కానీ జరిగిందదే. రజనీ, ఆయనా పగలంతా ఆఫీసు




పనికనో, షాపింగ్‌కనో తిరగడం, రాత్రి ఒకే గదిలో పడుకోవడం. నేనూ రాధాదేవి పగలంతా మ్యూజియమ్స్, ఫ్యాషన్ షోలూ తిరగడం, తెల్లవారేదాకా మా గదిలో ఆనందపు నూతన అవధులు చేరే ప్రయత్నం చేసి, బారెడు పొద్దెక్కి లేవడం – మా రెండు జంటలూ ఒకరి జోలికి మరొకరు పోకుండా పదిరోజులు గడిపేసాం. కానీ వియన్నాలో మాత్రం రాధాదేవి, రావుగారు జంటగా వెళ్లవలసి వచ్చింది – వాళ్ల బంధువులను చూడడానికి.

ఆ రోజు ఉదయం పదిగంటలకు మా బెడ్‌రూమ్‌లో నేనొక్కణ్ణే కూచుని టీవీ చూస్తున్నాను. రావుగారి బెడ్‌రూమ్‌లోంచి రజని వచ్చింది నెగ్లజీ వేసుకుని. నిజంగా అప్సరసే. అందులోనూ ఈ దేవతా వస్త్రాలలో చూస్తుంటే మరీ చూడాలనిపిస్తోంది. వస్తూనే "ఏమండీ ప్రశాంత్‌గారూ, మీకు ఇవాళ ఆటవిడుపా?" అంది కొంటెగా నవ్వుతూ.

నాకొళ్లుమండింది. "మీకూ? ...టువిడుపా?" అన్నాను.

"అబ్బో! మాటలొచ్చే! ఈ పదిరోజుల్లో ఒక్కసారి కూడా పన్నెత్తి మాట్లాడకపోతే మాటలు రావనుకున్నాను. చేత టెక్నిక్కే కాదు, కూత టెక్నిక్ కూడా వుందన్నమాట" అంది సోఫాలో కూలబడి.

"ఎందుకూ, రావుగార్ని రెచ్చగొట్టడానికా? వాళ్ల భార్యతో తిరుగుతూన్నందుకే మంటగా వుండి వుంటుంది ఆయనకు. ఇక మీతో మాట్లాడితే చెప్పనక్కర్లేదు..."

"అదా మీ భయం! సాయంత్రం దాకా వాళ్లు రారుగా. ఫీల్ ఎట్ హోమ్" అంది.

రజని కవ్వించింది; ఆహ్వానించింది; చిత్రాంగి శైలిలో బెదిరించింది; చివరకు ప్రాధేయపడింది.

"ఆ మేధావులిద్దరికీ మానసికంగా, శారీరకంగా విశ్రాంతి నివ్వడానికి మనల్ని తీసుకొచ్చారు. మరి మన ఆనందం మాటేమిటి? మనం తృప్తిపడితేనే కదా ఇంకొకర్ని తృప్తి పరచగలిగేది. మీ సంగతి నాకు తెలీదు. నాకు మాత్రం ఇదొక డ్యూటీలా అయిపోయింది. బ్లోజాబ్ ఇవ్వడం; చల్లారిపోయేలోగానే జారుకోవడం. మరి నా వేడి? అది నీలాటి వాడిదగ్గరే తీరాలి. నువ్వూ నేనే సరైన జోడీ, కాదనకు" అంటూ పైబడింది.

ఆమె కన్నీళ్లకే కరిగానో, వెక్కినప్పుడు ఎగసిన ఎదకే దాసోహమయ్యానో గానీ అనాలోచితంగానే అరక్షణంలో ఆమె వద్దకు చేరాను. నిజానికి మాది సరైన జోడీ;

అన్నిటా మేము సమ ఉజ్జీలమే. పాతికేళ్ల క్రితం అయినా రాధాదేవితో ఇంత సుఖంపొంది వుండను. రజనిలో వుండే కాముకత్వం, నీరసపడిన ప్రాణిని కూడా నిమిషాల్లో రసోద్రిక్తంచేయగల అనుభవం రాధాదేవి కెక్కడిది?

సాయంత్రం రాధాదేవి వచ్చేసరికి అలసి సొలసి, సొమ్మసిల్లి పడి వున్నాను. మనసులో అపరాధభావన సుడులు తిరుగుతోంది.. ఎంత కాదనుకున్నా, రాధాదేవిని తృప్తి పరచినందుకు నేను అనేక విధాల లాభపడుతున్నాను. లేకపోతే నాలాటి వాడికి ఈ యూరపు ట్రిప్పు కలలో కూడా సాధ్యమయ్యేనా? ఆమెకు తెలియకుండా రజనితో సుఖించడం న్యాయం కాదు. కానీ ఆమెకు చెపితే నన్ను అసహ్యించుకోదా? ఏమయినా సరే, చెప్పేసి, ఫలితాన్ని అనుభవిద్దామనుకున్నాను. అందుకే ఆనాడు మొదటిరౌండు అయ్యేక అలసట తీరేటప్పుడు చెప్పేశా.

"నిజంగానా! ఓహ్ కిషన్. నువ్వు నిజంగా కృష్ణుడంత గ్రేట్ లవర్‌వి. ఆ రజని తనంత తాను నీ దగ్గరకు వచ్చింది కదా! రావు అది తనకు పూర్తిగా స్వంతం అనుకుంటున్నాడు. అది ఎవడినైనా చూసి నవ్విందంటే చాలు, వాణ్ణి ఆ డిపార్టుమెంటులోంచి మార్చేస్తాడు. నా మనస్సులో రావుమీద కసి, రజనిమీద అసూయ ఏదైనా వుంటే ఇవాళ ఎగిరిపోయాయి. మై హీ-మాన్, ఐ లవ్ యూ..." అంటూ ముద్దులతో ముంచెత్తివేసింది రాధ. నాకు ఆశ్చర్యం, ఊరట, ఆనందం

అన్నీ ఒక్కసారే కలిగాయి.

మరుసటిరోజు కూడా రావుగారు, రాధాదేవి బంధువులింటికి భోజనానికి వెళ్లవలసి వచ్చింది. వాళ్లు వెళ్లిన మరుక్షణం రజని సిద్ధం. నా దగ్గిర పొందిన తృప్తీ, ఆనందంతో రావుగారిని మరింత సుఖపెట్టిందట. ఆయన మహా సంతోషించి వచ్చే సంవత్సరం అమెరికా ట్రిప్పు కూడా తనవే తీసుకెళతానని ప్రామిస్ చేసాడుట. ఇక రజనికి పట్టపగ్గాల్లేవు.

మరుసటిరోజు మేం నలుగురం కలిసి లంచ్ చేయవలసివచ్చింది. రావుగారు నన్ను విడిగా పిల్చుకునివెళ్లాడు. సూటిగా విషయానికొచ్చేసాడు.

"నువ్వూ, రజనీ కలుస్తున్నారని నాకు తెలుసు. భయపడకు, తను చెప్పలేదు.. నాకా మాత్రం తెలీదా? మేం బయటికెళ్లిన రెండు రోజులూ రాత్రుళ్లు రజని ప్రవర్తన చూసి అర్థం అయింది. మొదటిరాత్రి తెలియలేదు. రెస్టు బాగా తీసుకోవడం వలన కాబోలు అనుకున్నాను.

"మగవాడికి పదహారు మంచి ఇరవై అయిదు ఏళ్ల వయసు వరకేనయ్యా బిగి. ఆ తర్వాత క్రమంగా తగ్గిపోతుంది. కానీ ఆ వయస్సు.. జీవితంలో స్థిరపడడానికి తాపత్రయపడుతూ గడిపేస్తాం. స్థిరపడ్డాక ఎన్ని అవకాశాలు వచ్చినా ఏం లాభం! అన్నీ ఉడిగిపోతూంటే... అందరికీ నీలాగ యవ్వనం, అవకాశాలు ఒకేసారి రావయ్యా!"

"సార్, మీరు వేళాకోళం చేయనక్కరలేదు. నా పొరపాట్లు నాకు తెలుసు. మీరే శిక్ష విధించినా అనుభవిస్తాను. కానీ ఒక్క విషయం మాత్రం మీరు నమ్మాలి. ఎవరి విషయంలోనైనా చొరవ తీసుకున్నది నేను కాదు."

"అబ్బబ్బ, నేను నిన్నేమీ అనడంలేదయ్యా మగడా, సరే ఉపోద్ఘాతం వదిలేసి డైరెక్టుగా విషయాని కొచ్చేస్తాను. /.....


మరుసటి రోజు ఉదయం రాధాదేవి రూముకు వచ్చింది. ముఖంలో ఒక కొత్తకాంతి కనబడుతోంది. వచ్చి నన్ను అక్కున చేర్చుకుని, ముద్దాడింది. నెమ్మదిగా సంభాషణ ప్రారంభించింది. "రాత్రి రావూ, నేనూ ఒకరి నొకరు 'రీడిస్కవర్' చేసుకున్నాం. తనపై తనకి ఇన్నాళ్లకు విశ్వాసం కలిగింది - నన్ను తృప్తిపరచగలనని. ఇన్నాళ్లు నేను పాత రాధనే అనుకునేవాడుట. నేనూ తనతో బాటే పెద్దదాన్నయానని, శారీర కంగా కంటే మానసికంగా ఎక్కువ తృప్తి పొందగలననీ అతను అర్థం చేసుకోలేకపోయాడు. నన్ను సంతృప్తి పరచలేననే కాంప్లెక్స్‌తో సెక్సువల్‌గా నాకు దూరం అయిపోయాడు.

'నిన్న మేం ఇద్దరం ఎంతో దగ్గరయ్యాము. నిజానికి రావు దగ్గిర నాకు ఎంతో సుఖంగా వుంటుంది. నిన్ను తక్కువ చేస్తున్నానని కాదు; నీ అంత టెక్నిక్ రావుకి లేకపోయినా నాకు తన దగ్గిర సుఖశాంతులు రెండూ దొరుకుతాయి.

"రావు తనకి రజని అవసరం ఇక వుండదన్నాడు. రజని కూడా ఇండియాకు తిరిగి వెళ్లిపోతానంటోంది. తనొక్కతే వెళ్లడం ఎందుకు, ఇక్కడ ఊళ్లు చూడడం కూడా చాలా భాగం అయిపోయింది కాబట్టి, నువ్వు కూడా వెళ్లిపోతావేమోనని ఇద్దరికీ కలిపి టిక్కెట్లు బుక్ చేసాను. నీ అభిప్రాయం ఏమిటి?"

నా అభిప్రాయం ఏముంటుంది? ఒక గిగోలోకు స్వంత అభిప్రాయం కూడా వుంటుందా?





డా. వి. వగేష్
ఇండియన్ అకాడమీ ఆఫ్ హిప్నాసిస్
ప్లాట్ నెం: 43,
బాపుబాగ్ కాలనీ,
సికిందరాబాద్-500 003.
ఫోన్: 847079

'సెక్స్' అనే విషయాన్ని విశ్లేషించడానికి చక్కని కథ ఇది. 'సెక్స్' అనేది 'ఫిజికల్' అని కొందరు, 'ఎమోషనల్' అని మరికొందరు, 'సైకలాజికల్' అని ఇంకొందరు, 'రిక్రియేషనల్' అని ఎందరో అంటుంటారు.

రావు తన లేడీ సెక్రటరీ రజనితో-ప్రశాంత్ రాధాదేవితో సంబంధం పెట్టుకోవడాన్ని ఫిజికల్ యాక్టివిటీగా చెప్తకోవచ్చు. ముసలివాడు రావు తనకి బాస్ కనుక రజని ఒప్పకుంది; రాధాదేవి వలన తనకి వృత్తిపరంగా లాభం వుంది కనుక ప్రశాంత్ అంగీకరించాడు. కథ ముగింపులో ప్రశాంత్ స్వగతంతో మనకు ఈ విషయం స్పష్టమవుతుంది.

చిత్రమేమంటే-వయసు వచ్చిన కొద్దీ తనలోని సెక్సువల్ ఇన్‌స్టింక్ట్ తగ్గిపోతుందని; భాగస్వామిని తృప్తి పరచలేక పోతున్నామన్న గిల్టీ ఫీలింగ్‌తో సైకలాజికల్ ఫ్రిజిడిటీ పెంచుకొనేది ఎందరెందరో! తమతోపాటు తమ భాగస్వామికి కూడా వృద్ధాప్యం వచ్చిందని గ్రహించరు. ఇందుకు చక్కని ఉదాహరణ రావుగారు.

(భార్యని తృప్తి పరచలేనివాడు, కుర్ర లేడీ సెక్రటరీని ఎలా తృప్తి పరచగలడు? అని ప్రశ్నించేవారికి నా వివరణ: 'రతి కార్యం' సమభోగం. కానీ రావుగారి లాంటి వారికి సంభోగం! లేడీ సెక్రటరీ తన బాస్ దగ్గర బయటపడలేదు-భార్యలా! ఇదే విషయాన్ని ప్రశాంత్ స్వగతంగా కథ చివరలో చెప్తాడు రచయిత).

- రెండు జంటలు పారిస్ వెళ్లడం, విమానంలో హోటలు గదిలో ఏ జంటకు ఆ జంటగా వుండటం రిక్రియేషనల్‌గా చెప్పవచ్చు.

సెక్స్ అనేది సైకలాజికల్‌గా విశ్లేషించవచ్చు: రాధాదేవి -రావు దాదాపుగా 'సెక్స్'అనే విషయమే మర్చిపోయారు. సంపాదనే ధ్యేయమయింది. ఈ తరుణంలో రావు తన లేడీ సెక్రటరీని ఇంటికి తీసుకొచ్చి, తన అవసరాలు తీర్చుకోవడం గమనించాక రాధాదేవి దృష్టి అవైపు మళ్లింది. ప్రశాంత్ తారసపడిన తర్వాత ఆ కోరిక పరాకాష్టకు చేరింది. "భర్త అనుభవిస్తున్నాడు-తానే అనుభవించడం లేదు" అన్న సైకలాజికల్ ఫీలింగ్ ఆమెను ప్రశాంత్‌కి దగ్గర చేసింది. (భర్తమీద కోపంతో పరాయి వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకునే భార్యలు కూడా వున్నారు ఈ సమాజంలో....

ప్రశాంత్ రజనితో వున్నాడన్న విషయం వినగానే రాధాదేవి అమితానందం పొందడం గమనార్హం. భర్తమీద వున్న కసి-ఆమె ఆనందానికి కారణం!

రజని ప్రశాంత్‌తో సంబంధం పెట్టుకోవడాన్ని 'ఎమోషనల్'గా పేర్కొనవచ్చు.

వయసులో వున్నప్పుడు కరస్పర్శ... చూపులతూపులు... ప్రియభాషణం... చాలు ఎదుటి వ్యక్తిని మొగ్గులోకి దించడానికి, ఎమోషనల్‌గా రంగంలోకి దిగడానికి. యవ్వనం పాలపొంగులాంటిది... అంతలోనే చల్లారిపోతుంది. కానీ వృద్ధాప్యం వచ్చిన తర్వాత వ్యవధి తీసుకుంటుంది...ఆ వ్యవధిని చూసి తమలో పుంసత్వం తగ్గిపోతోందని అపోహ పడతారు. ఇటువంటి వారు శృంగారపరమైన సంభాషణలు, దృశ్యాలు చూడటం, ఉత్తేజితులు కావడం సాధారణం.

వీటన్నిటినీ మించి ఈ కథలో మరో అంశముంది. ఆర్థిక వ్యాయం...మనం ఒకటి పొందాలంటే వేరొకటి కోల్పోవాలి అన్నది చక్కగా చిత్రించారు. ఇక్కడ సైకలాజికల్-ఎమోషనల్-రిక్రియేషనల్ ఫీలింగ్స్‌కన్నా ప్రధానమయింది సైనాన్స్! ఈ కథ చదివిన తర్వాత వయసు మీద పడటంతో పుంసత్వం కోల్పోయానని మెంటల్ ఫ్రిజిడిటీ కొని తెచ్చుకునేవారు; భర్తమీద కోపంతో పరాయి వ్యక్తితో సంబంధం పెట్టుకునేవారు తమ పొరపాట్లు గ్రహిస్తారని ఆశిస్తున్నాను. అలాగే, వృద్ధాప్యం భర్తలోనే కాదు భార్యలోనూ మార్పు తెస్తుందని గ్రహించగలరు.